

## ఈ నడక ఓ ఎత్తుగడ!

మలిసంజె వేళ చిన్న పిల్లల కోలాహలం ఇక్కడ కాస్త చిత్రంగా కనిపిస్తున్నది కదూ! ఇది వియత్నాంలోని ఓ పంటపొలంలో తీసింది. అక్కడి జరాయ్ తెగ వారికి ఇలా వెదురు కర్రల మీద నడవడం ఓ సంప్రదాయం. నిజానికి వరదలు ఎక్కువ వచ్చే ప్రాంతం కావడంతో ఎత్తయిన కర్రల మీద ఇళ్లు నిర్మించుకోవడంతో పాటు వెదురు బొంగుల సాయంతో ఎత్తు మీద నడవడమూ అలవాటు చేసుకున్నారు వీళ్లు. ఈ నడకనే ఓ కళ గా మలిచి, తప్పెట్లు జోడించి వేడుకలా చేసుకుంటారు. ఆ ముచ్చటైన దృశ్యాన్ని అందంగా క్లిక్‌మనిపించింది అక్కడి ఫొటోగ్రాఫర్ హాన్ ఫ్యాన్. బంగారు వన్నెలోని ఈ చిత్రం ఆమెకు ఓ అంతర్జాతీయ ఫొటో పండుగలో బంగారు పతకాన్ని తెచ్చిపెట్టింది.